# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

చింతల మానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన పుణ్యపురెడ్డి కవిత తమ గ్రామం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ గ్రామముగా ఉన్నందున అర్హత కలిగిన తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన డి.శాంత తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామస్తులు తమ గ్రామంలో గల పోచమ్మ దేవాలయానికి వెళ్లే రహదారిని కొందరు రైతులు ఆక్రమించినందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దంద్రే శ్రీధర్ తాను కోసిని గ్రామపంచాయతీలో స్మశాన వాటిక పనులు చేపట్టి పూర్తి చేశానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం పర్స నంబాల గ్రామానికి చెందిన తాను బాయి తనకు వంశపారంపర్యంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం నూర్ నగర్ కు చెందిన ఫర్హానా బేగం నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాని మండలం కోయ తలండి గ్రామానికి చెందిన పెట్టం రాజలింగు తన తండ్రి పేరిట గల భూమిని తనకు తెలియకుండా కొందరు పట్టా చేసుకున్నారని, అట్టి పట్టాను రద్దుచేసి తన పేరిట భూమిని మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

నెన్నెల మండలం గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి తిరుపతి తమ తాతల నుండి కాస్తులో ఉన్న తమ భూమిని అటవీశాఖ వారు తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తమకు పూర్తి హక్కు కల్పించి అదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సింగాపూర్, గుత్తదారిపల్లి, ఆర్ & ఆర్ కాలనీ-1 అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సమ్మయ్య తమ దరఖాస్తులో తమ కాలనీలో గోదావరి నీరు అందించాలని, మురుగు కాలువల వ్యవస్థ, కమానా బోర్డులు, అంగన్వాడీ కేంద్రం, బోర్వెల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం బుద్దారం అంగన్ వాడీ టీచర్ తగరం సునంద తాను పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రానికి భవనం లేదని, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కేంద్రం ద్వారా 20 మంది పిల్లలు, 4గురు తల్లులు సేవలు పొందుతున్నారని, ఈ కేంద్రానికి స్వంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామానికి చెందిన జి.అశోక్ తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది, వంటశాల, ఒక తరగతికి మరమ్మత్తులకు సంబంధించిన పనులు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తోట సతవ్వ తన మామయ్య నుండి తమకు రావలసిన వాటా భూమితో పాటు తన స్వంత భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు, సింగరేణి క్వార్టర్లు, షాపులు కబ్జాకు గురయ్యాయని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో రహదారులు మూసివేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఈ మేరకు బెల్లంపల్లిలో హైడ్రా తరహా కార్యాలయం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన సింగిరెడ్డి లావణ్యరెడ్డి తాము కిరాయికి ఉంటున్నామని, తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామానికి చెందిన దమ్మ సూర్య తనకు వృద్ధాప్య ఫించన్ ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి




## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాకు 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీగా క్రింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. గ్రామాలలో రహదారులకు ఇరువైపులా, ప్రభుత్వ భూములలో, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలో, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలిపారు. గ్రామపంచాయతీలలోని నర్సరీలు, అటవీ శాఖ నర్సరీలలో అవసరమైన పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున మొక్కలు నాటేందుకు మంచి వాతావరణం ఉందని, ప్రతి ఒక్కరూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.వనమహోత్సవం సందర్భంగా మొక్కల



నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు.జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను

# విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద భీమా, రుణ భీమా వర్తింప చేయడం జరుగుతుందని, రుణం పూర్తిగా మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు, విజయ్ కుమార్ మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు



ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వహణ, చేపల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడం ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో మహిళా శక్తి భవనాల నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా 20 లక్షల రూపాయల కమిషన్ వచ్చిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 446 అమ్మ ఆదర్శ పాఠశాలలలో 7 కోట్ల 82 లక్షల రూపాయల పనులు చేయడం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి చేయూత అందించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులు అందించడంలో మహిళా సంఘాల కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లాలో సంఘాలలో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలని, ప్రభుత్వం మహిళల కొరకు చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు తెలియజేయాలని, జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి వనిత, కోశాధికారి కుసుమ, గౌరవాధ్యక్షురాలు శ్రీదేవి, వివిధ మండల సమాఖ్య సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలి

**- బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

సికింద్రాబాద్- నాగ్ పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్‌కు సోమవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ ఎస్ జీ 3 కేటగిరీలో ఉంది ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం, 13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళ్తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు మాత్రం నిలువడం లేదని జీ ఎం కి వివరించారు. మంచిర్యాల జిల్లా నుండి అనేక మంది వ్యాపారస్తులు, ప్రజలు నిత్యం నాగ్‌పూర్, సికింద్రాబాద్ వెళ్తూ ఉంటారని, మంచిర్యాలలో రైలు నిలుపుదల చేస్తే రైల్వేకు ఆదాయంతో పాటు ప్రజలకు సౌకర్యంగా



ఉంటుందని తెలిపారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ కన్నా రామగుండం రైల్వే స్టేషన్ ఎన్ ఎస్ జీ 4 కేటగిరీలో ఉండి ఆదాయం, ప్రయాణికులు తక్కువ ఉన్న అక్కడ వందే భారత్ రైలు నిలుపుతున్నారని రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే మంచిర్యాల లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ లభించడం లేదని వారికి వివరించారు. అదే విధంగా మంచిర్యాల జిల్లా, ఆసిఫాబాద్ జిల్లా నుండి తిరుపతి వెళ్లే భక్తుల సౌకర్యార్థం తిరుపతికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, ఏపీ ఎక్స్‌ప్రెస్, కేరళ ఎక్స్‌ప్రెస్, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను మంచిర్యాలలో నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్, ముల్కల్ల మల్లారెడ్డి, పురుషోత్తం జాజు, బియ్యాల సతీష్ రావు, తుల ఆంజనేయులు, ఆకుల అశోక్ వర్ధన్, రాపర్తి వెంకటేశ్వర్లు, జోగుల శ్రీదేవి, రాకేష్ రెన్వ, బింగి ప్రవీణ్, నాగుల రాజన్న, బోయిని దేవేందర్, అర్ణకొండ శ్రీనివాస్, దేవరకొండ వెంకన్న, బింగి సత్యనారాయణ, మేడికొండ శ్రీనివాస్, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**జైపూర్ జూలై 7 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు అనంతరం



కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉదయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ అంబల్ల సంపత్ రెడ్డి, అంబల్ల రవి, కొమ్మిడి ప్రశాంత్ రెడ్డి, అరిగెల శ్రీనివాస్ గౌడ్, ఇరిగిరాల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు అడ్డాగా, జాతీయ రహదారులు

**నస్పూర్, జులై 7, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని కలెక్టరేట్ రోడ్డు బొమ్మరిల్లు హోటల్ నుంచి సిసిసి



కార్నర్ కి వెళ్లే జాతీయ రహదారిపై నిత్యం పశువులు సంచరిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయి. పశువుల యజమానులు కూడా, పట్టించుకోవడం లేదని వాహనదారులు అంటున్నారు. నిత్యం రద్దీగా




ఉండే జాతీయ రహదారిపై మూగ జీవాలు సేద తీరుతుంటే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులు రోడ్డుపై రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎంపిఎఫ్ సంబంధిత "ప్రయాస్" కార్యక్రమం- జీరో పెండెన్సీ లక్ష్యంగా సమావేశం

**శ్రీరాంపూర్, జులై 7, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫెరెన్స్ హాల్ నందు సామాజిక భద్రత వినియోగాన్ని హామీగా కల్పించేందుకు సింగరేణి సంస్థలో సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో "ప్రయాస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిష్య నిధి పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ" సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశము నిర్వహించటం జరిగింది ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్- 2 (రామగుండం) కె గోవర్ధన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నంబర్ అలాట్ మెంట్, పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఏరియా జనరల్



మేనేజర్ ఎం.శ్రీనివాస్ కోరారు. సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి తెలిపారు. సిఎంపిఎఫ్ పెన్షన్ సంబంధించిన లావాదేవీలను సి కేర్స్ పోర్టల్ ద్వారా ఆదేశాల మేరకు సిఎంపిఎఫ్ కు జరుగుతున్నాయని తెలిపారు. బొగ్గు మంత్రిత్వ శాఖ సంబంధించిన పెండింగ్ వెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎం పీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. ఈ సమావేశములో ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ సమస్యలపైన సి కేర్స్ పోర్టల్ ద్వారా పరిష్కరించే విధానలను సిఎంపిఎఫ్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, విజయం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పిఓ పి. కాంతారావు సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది, గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్వో డ్యూటీల నుంచి అంగన్వాడీ సిబ్బందిని మినహాయించాలి - జిల్లా ప్రధాన కార్యదర్శి- త్రివేణి

**కాగజ్నగర్ టౌన్, జులై 7, సూర్యా మేజర్ న్యూస్**

గర్భిణీలు, బాలింతలు, మాతా-శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు అదనపు భారంగా మారిన బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్వో) డ్యూటీలను మినహాయించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. త్రివేణి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్వో శిక్షణ కార్యక్రమం సందర్భంగా ట్రైనింగ్ ఆఫీసర్, తహసీల్దార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రేబ్కా, సూపర్‌వైజర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ఏడాది మార్చి 12న కేంద్ర మహిళా మరియు శిశు అభ్యున్నతి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఆదేశాల మేరకు అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో బాధ్యతల నుంచి మినహాయించడానికి సర్క్యులర్ ఎఫ్ నెం./2023-సిడి-1(ఈ-104875), తేదీ: 12-03-2025) జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ, ఇప్పటికీ బిఎల్వో పనులు చేయాల్సి వస్తుండటంతో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని వివరించారు. తదుపరి ఆమె చెప్పిన ప్రకారం, "పోషణ ట్రాకర్ వంటి అనేక యాప్‌లలో బరువులు, కొలతలు, పోషకాహార పంపిణీ వంటి అంశాలను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, అలాగే ఓటర్ల జాబితాల సరఫరా, తొలగింపులు, మార్పులు వంటి అదనపు బాధ్యతలు భారం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసి, అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో బాధ్యతల నుంచి మినహాయించాలని" ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ నాయకులు వై.అరుణ, మైమన, సరస్వతి, జయ గోల్డర్, రాజ్యలక్ష్మి, గంగాభవాని, శాంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జులై 9వ తేదీన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో కేటాయింపు

**రామకృష్ణాపూర్, జులై 07, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో 230 మంది లబ్ధిదారులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నంబర్ లు లాటరీ పద్ధతిలో జులై 9వ తేదీ బుధవారం ఉదయం 10:15 గంటల నుంచి...మంచిర్యాల ఆర్డీవో పర్యవేక్షణలో, మందమర్రి తహసీల్దార్ ద్వారా పోచమ్మ బస్తీ సమీపంలోని ఆర్‌కెసీఓఏ (సింగరేణి క్లబ్) లో నిర్వహించబడుతుంది అని కేవలం లబ్దిదారులను మాత్రమే లాటరీ నిర్వహించే ప్రాంగణం లోకి అనుమతిస్తామని లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయం ఇష్యూ చేసిన స్లిప్ తో పాటు ఆధార్ కార్డు/పాన్ కార్డ్ /ఓటర్ కార్డ్ / లేదా ఇతర గవర్నమెంట్ ద్వారా పొందిన కార్డు లలో ఏదో ఒకటి వెంట తీసుకు రాగలరని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్

**చెక్కులను అందజేసిన-ఎమ్మెల్యే**

**సారంగాపూర్, జూలై 7, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బీజేఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం రోజు అందజేశారు. 123 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో శ్రీదేవి,జిల్లా నాయకులు రావుల రామ్నాథ్, బిజెపి సారంగాపూర్ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, విలాస్,తిరుమల చారి,రాజు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ట్రస్మ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వరరావు**

**సోన్, జూలై 7 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లాలో గల గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే రద్దు చేయాలని జిల్లా ట్రస్మ నాయకులు డీఈవో కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తింపు లేకుండా పాఠశాలలను నడుపుతున్నారని, అలాంటి పాఠశాలలను వెంటనే రద్దు చేయాలని అలాగే గడిచిన 5 సంవత్సరాల నుండి శ్రీచైతన్య, నారాయణ పాఠశాలలు అనుమతి లేకుండా కేవలం 7 వ తరగతి వరకే అనుమతులు ఉన్న 10 వ తరగతి క్లాస్ లు నిర్వహించటం జరుగుతుందని, అలాగే కొన్ని పాఠశాలలు ప్రభుత్వం నిర్ణయించిన సమయం కాకుండా సమయాన్ని కేటాయించి విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని, అట్టి పాఠశాలలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ట్రస్మ నాయకులు డి ఈ ఓ, కలెక్టర్ కార్యాలయాలలో వినతి పత్రాలను సమర్పించామని తెలిపారు. ఇట్టి విషయంపై ఇప్పటికే పలుమార్లు డి ఈ ఓ కు వినతులు సమర్పించిన ఎటువంటి చర్య తీసుకోవడం లేదని, విద్యార్థులు అనుమతులు లేని పాఠశాల్లో చదవడం వల్ల వారి యొక్క సర్టిఫికెట్స్ పొందడంలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ పాఠశాలలపై వచ్చే వారం లోపల చర్యలు తీసుకోకపోతే జిల్లాలోని రెండు ట్రస్మా ల ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, టౌన్ బాధ్యులు చంద్ర గౌడ్ ,శ్రీధర్, పద్మనాభగౌడ్ ,శ్యామ్ ప్రకాష్ ,అబ్బాస్ ,షబ్బీర్ ,ప్రమోద్ రావు ,వినోద్ ,శ్రీనివాస్ ,సిద్ధార్థ్ రెడ్డి ,సాయన్న గౌడ్,ఖాలిక్, వివిధ పాఠశాలల కరెస్పాండంట్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిర్యాణి జులై07 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి టపాకాయలు కాలుస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా విరామం లేకుండా సుదీర్ఘ పోరాటం చేస్తూ అంతిమంగా ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కు జన్మదిన శు



భాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని చివరికి విజయం సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తిని ఇప్పుడున్న యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అణగారిన వర్గాలకు న్యాయం చేకూరే విధంగా చేసినా ఆయన పోరాటం బహుజనులకు కూడా స్ఫూర్తినిస్తుందని తెలిపారు. చట్టసభలలో మాదిగలకు మరిన్ని సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్యాల అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తితో మాదిగలంతా ఐక్యంగా ఉండాలని కోరారు. తమ కోరిక మీదకు కార్యక్రమానికి హాజరైన బహుజన సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ గోని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పున్నం హరిష్ కుమార్, రజక సంఘం మండల అధ్యక్షులు బూసి సంతోష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపా అధ్యక్షులు సెర్ల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు కరిగంటి బాబు, జిల్లా నాయకులు మెరుగు వెంకటేశం, మండల నాయకులు పుల్లూరి శ్యామ్, యూత్ అధ్యక్షులు చిలక లక్ష్మణ్, సభ్యులు గద్దెల బాబు, దేవునూరి నరసయ్య, జిల్లపెల్లి అంజయ్య, ఆవునూరి రవీందర్, చిలుక రాజలింగు, పడిగేల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల, జులై 7,సూర్య మేజర్ న్యూస్**

మావల గ్రామంలో మొన్న నీటిగుంతలో పడిన చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం బోరజ్ మండలం పిపర్వాడ గ్రామానికి చెందిన సరసన్ వెంకట్ రెడ్డి (ఆరెంజ్ ట్రావెల్స్ ) అంత్యక్రియల్లో పాల్గొని, జైనాథ్ మండలం కరంజి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గణపతి రెడ్డి సతీమణి ఏనుగు సుస్మిత మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. తదనతరం ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీష తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తో కలిసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించడం జరిగింది. వారివెంట మావల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,నలిమేల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**వాంకిడి జూలై 7సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘనట సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఖిరిడి గ్రామానికి చెందిన నానవేణి గణేష్(30) అనే యువకుడు వాంకిడి మండల కేంద్రంలో బైక్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయాన్నే ద్వీచక్రవాహనంపై షాపుకు వెళ్లిన గణేష్ స్థాయంత్రం 7.30 గంటలకు అదే ద్వీచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యాడు. నాలుగు వరుసల జాతీయ రహదారి-363పై గల టోల్ ప్లాజా సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలతో పడి ఉన్న గణేష్ను గమనించిన కొందరు వ్యక్తులు పోలీసులకు, కుటుంబ సబ్యులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల, అక్కడి నుంచి కరీంనగర్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య రవళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేయాలి : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, జూలై 07, సూర్య మేజర్ న్యూస్ :**


పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో గల ఆర్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో జన్నారం, దస్తురాబాద్ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమావేశంలో వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు అధికారంలో ఉండి ప్రజలకు చేసిన అభివృద్ధి గోరంత అని, చెప్పేదేమో కొండంత అని, ప్రజలెవరూ అసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల ను కంగు తినే విధంగా కాంగ్రెస్ అభ్యర్థులు పనిచేయాలని అన్నారు. త్వరలోనే సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ నాయకులంతా గ్రామాల్లోనే మకాం వేసి ప్రచారం చేయాలన్నారు. అదేవిధంగా అటవీ శాఖ మొత్తం కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉందని, ప్రజలు అటవీశాఖ తో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, బిజెపి ప్రజాప్రతినిధులు ఇంత జరుగుతున్న ఏం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, మోహన్ రెడ్డి, ఏనుగు సుభాష్ రెడ్డి, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, దస్తురాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కిషన్, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రుయ్యాడి సవర్లను దర్శించుకున్న కలెక్టర్ రాజర్షి షా

**తలమడుగు జులై 7 సూర్య మేజర్ న్యూస్:**

మొహరం పండుగ వేడుకలు జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన రుయ్యాడి మొహరం



పండగ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పెషల్ ఎఫెక్షన్ గా నిలిచారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో అంగరంగ వైభవంగా హస్సేన్ హుస్సేన్ లను కొలుస్తారు ఇవి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాయి ఇక్కడికి వచ్చి ఏ మొక్కలు మొక్కుకున్నా తీరుతాయని భక్తులు నమ్ముతారు 10 రోజుల నుంచి ఈ వేడుకలకు వేలాది సంఖ్యలో భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి విచ్చేసి పీర్ల ను దర్శించుకుంటారు. అందులో భాగంగా మొహరం పండుగ చివరి రోజు జల్తా అని పిలవడం జరుగుతుంది సోమవారం నాడు జిల్లా కలెక్టర్ రాజర్షి షా హస్సేన్ హుస్సేన్ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి జిల్లా ప్రజలంతా బావుండాలని కోరుకున్నారు. కులమతాలకు అతీతంగా మతసామరాస్యానికి ప్రత్యేకగా ఈ మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని జిల్లాలో భక్తిశ్రద్ధలతో వైభవంగా ఈ వేడుకలను జరుపుతున్నారని ప్రతి పల్లెల్లో పండగ వాతావరణం నిలబడి జిల్లా ప్రజలంతా సంతోషంగా ఈ వేడుకల్లో భాగమవుతున్నారని జిల్లా ప్రజలందరూ ఎప్పుడు సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇలా అనడం జరిగింది. ఆయనతోపాటు మండల తహసిల్దార్ రాజ్ మోహన్ గ్రామస్తులు లోక భూమరెడ్డి, గోక గణేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులు భక్తులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**దస్తురాబాద్, జులై 7 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటినట్లు డాక్టర్ నాగరాజు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అందులో ఆరోగ్య విస్తరణాధికారి కన్నయ్య, హెల్త్ సూపర్వైజర్ లలిత, సిబ్బంది గంగాధర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒప్పంద పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తుల స్వీకరణ - జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య

**ఆసిఫాబాద్ ,సూర్య మేజర్ న్యూస్ :** 7, 2025:జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో, యు.ఆర్.ఎస్.లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2 ఎ. ఎన్. ఎం., 3 అకౌంటెంట్ పోస్టులకు మహిళ అభ్యర్థులు, యు. ఆర్.ఎస్.లో 1 అసిస్టెంట్ కుక్, 1 నైట్ వాచ్మెన్, 1 డే వాచ్మెన్ పోస్టులకు మహిళ/పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై ఉండాలని, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ ఆధారంగా స్థానికత నిర్ధారిస్తామని, 18- 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. అసిస్టెంట్ కుక్ కు 10వ తరగతి ఉత్తీర్ణత (ఎంపిక సమయంలో ప్రదర్శన నిర్వహించబడుతుంది), నైట్ వాచ్మెన్, డే వాచ్మెన్ పోస్టులకు 10వ తరగతి, ప్రాధాన్యంగా ఒక ప్రఖ్యాత భద్రత సంస్థ ద్వారా శిక్షణ పొంది ఉండాలని, భవిష్యత్తులో బాధ్యతలు చేపట్టే వారికి 5’ 6” ఎత్తుతో కూడిన శరీర సౌష్టవం ఉండాలని తెలిపారు. అకౌంటెంట్ టెస్ట్ కు కామర్స్ డిగ్రీ తో పాటు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్/ బి.కాం. కంప్యూటర్ సైన్స్ అర్హత, ఎ.ఎన్.ఎం. పోస్ట్ కు ఇంటర్మీడియట్తో పాటు ఎ.ఎన్. ఎం.ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వృత్తి విద్యా కోర్సులో జి. ఎన్. ఎం. ట్రైనింగ్ సర్టిఫికెట్, బి. ఎస్ సి. నర్సింగ్ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కరపత్రాలు ఆవిష్కరణ

**వాంకిడి జూలై 7,సూర్య మేజర్ న్యూస్**

భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించనున్న బుద్ధునితో నా ప్రయాణం, నాటికకు సంబంధించిన కరపత్రాలను తాసిల్దార్ కవిత, సిఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బుద్ధుని శాంతి మార్గాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించనున్న ఈ నాటికకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ఈ నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధికారులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మొహల్కర్, ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, శ్యామ్ రావు దుర్గే, రాజేశ్వర్ ఉప్రె, పాండు జాడే,దీపక్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలోని శ్రీగండి రామన్న దత్త సాయిబాబా ఆలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు దేవాదాయ ధర్మదాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఆలయ చైర్మన్ గంగోని భూరజ్

**నిర్మల్, జులై 7, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీగండి రామన్న దత్త సాయిబాబా ఆలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు దేవాదాయ ధర్మదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గంగోని భూరజ్, కార్యనిర్వాహణఅధికారి రమేష్ తెలిపారు. సోమవారం ఆలయంలో వేడుకల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీన గురు పౌర్ణమి ఉత్సవాలు, అఖండ సాయి నామం భజన ప్రారంభమవుతుందని 9వ తేదీ మంగళ స్నానం, అర్చన, 10వ తేదీ పౌర్ణమి రోజున బాబా విగ్రహానికి అభిషేకాలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.



## ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా రూరల్,జూలై 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని బిజ్జూర్ గ్రామంలో ఎంఆర్‌పీఎస్ పతాకాన్ని ఎమ్మెల్యే ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకోసం ఎంఆర్‌పీఎస్ ఆవిర్భవించిదని,ఎమ్మార్పీఎస్



మాదిగలను ఏకతాటిపై నడిపిన నేత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ఎంఆర్‌పీఎస్,నాయకులు,గ్రామస్థులు, ఉన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, జులై 7, సూర్య మేజర్ న్యూస్**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహం ముందర గల జెండాను సీనియర్ నాయకులు నల్లాల చలపతి ఆవిష్కరించారు. మాదిగల జాతిపిత ఎస్సీ వర్గీకరణ సాధకుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక అస మానతలను రూపుమాపడానికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని, ఆ పోరాటాల ఫలితమే నేడు సమాజంలో మాదిగ జాతికి గౌరవం దక్కిందని, మాదిగల ఆకాంక్ష నెరవేర్చిన మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటామని తెలిపారు. సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం, వితంతు, వికలాంగుల పెన్షన్లను పెంపుదల కోసం, రేషన్ కోట పెంపుదల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, కృష్ణ మాదిగకి దక్కుతుందన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించేవరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయని, కానీ ఎమ్మార్పీఎస్ మాత్రం సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిలుముల రాజు, కంబాల రాజానర్సు, వాసాల శంకర్, దాసరి రాజనర్సు, సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్, ఆసం కొమురయ్య, నందిపాట రవి, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రాం శ్రీనివాస్, ఆసంపల్లి మల్లేష్, రత్నం మొగిలి, కలువల శ్రీనివాస్, మల్లేష్, కొమురయ్య, వేల్పుల రవి, కాంపెల్లి కుమార్, కాంపెల్లి రవి, మొగిలి, సది, ఎర్ర ఓదెలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లో సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి,ఐబి చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండాను జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ఆవిష్కరించారు.మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి ఒక్కరికి ఒక్కరు తినిపించుకున్నారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ..

1994 జులై 7న ప్రారంభమైన ఎమ్మార్పీ సంఘం వివిధ జిల్లా, మండల, గ్రామాలకు విస్తరించి అనేక ఉద్యమాలకు మాదిగ గూడాలో కేంద్రం అయిందన్నారు. సమాజంలో ఉన్న అనేక అసమానవుతున్న రూపుమాపడం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసారన్నారు. ఆ పోరాటాల ఫలితమే నేడు సమాజంలో మాదిగ జాతికి దక్కిన గౌరవంగా చెప్పుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా అన్నదాత వర్గాల ప్రజల కోసం సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం, వితంతువుల,వికలాంగుల పింఛన్లు పెంపుదల కోసం, రేషన్ కోట పెంపుదల కోసం పోరాడారన్నారు.అట్రాసిటీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించేలా పోరాడి విజయం



సాధించిన ఘనత ఎమ్మార్పీస్ ఉద్యమానికి మందకృష్ణ మాదిగ కి మాత్రమే దక్కుతుందని అన్నారు.అంతేకాకుండా అంటరాని కులంగా సమాజం చూసిన ఆ రోజుల్లో ఆ కులానికి గౌరవాన్ని తీసుకొచ్చి దేశ ప్రధాని వచ్చి వాళ్ళ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పే వరకు పోరాటం చేశారని అన్నారు.మాదిగల పోరాటం ఎంత బలమైనదో అర్థం చేసుకోవాలి అన్నారు.సమాజంలో ఎవరికి అన్యాయం జరిగిన వారి న్యాయం కోసం పోరాటం చేసింది కేవలం దండోరా ఉద్యమం మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు శంకర్ వర్మ మాదిగ, పట్టణ కో ఇంచార్జి గొడిశల దశరథం మాదిగ, పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు మోతే పోషం మాదిగ,జిలకర శంకర్ మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి గారే చంద్ర శేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ చిప్పకుర్తి సతీష్ మాదిగ, పులువాయిల రవి కుమార్ మాదిగ, కుక్క కిరణ్ మాదిగ, అర్నకొండ నరేష్ మాదిగ, సుద్దాల రాజు మాదిగ, మంత్రి రవి మాదిగ, మంత్రి సాయి మాదిగ, చిప్పకుర్తి రమేష్ మాదిగ, ముల్కల నవీన్ మాదిగ, ఇల్లందుల విజయ్ మాదిగ, చొప్పండి సతీష్ మాదిగ, తగరం దేవరాజు మాదిగ, మడిపల్లి రాములు మాదిగ, సామిల్ల శ్రీకాంత్ మాదిగ, రంజిత్ మాదిగ, మారపాక వెంకటేష్ మాదిగ తదితరులు పాలుగోన్నారు.

## 108 సూర్య నమస్కారాలతో ఘనంగా శతదినోత్సవం

**- ఒత్తిడిని అధిగమించేందుకు యోగా దివ్య ఔషదం**

**- యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్**

**మందమర్రి, జూలై 7, సూర్య మేజర్ న్యూస్**

108 రోజుల పాటు 108 సూర్య నమస్కారాలు చేస్తానని మద్ది శంకర్ అంకుటిత దీక్ష భూని సోమవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకుని లక్ష్యానికి కూత వేటు దూరానికి చేరుకుని శతదినోత్సవాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా యోగా శిక్షకులు మద్ది శంకర్ ను అభినందిస్తూ యోగా గురువులు కొంపల్లి రమేష్, ఆర్కేపి కి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత డా ముషీని వెంకటేశ్వర్లు లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత డా ముషీని వెంకటేశ్వర్లు స్ఫూర్తితో బిఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్ యోగా శిక్షణ పొందుతూ రోజు వారి సాధనలో బాగంగా సింగరేణి పాఠశాల మైదానంలో ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు 108 రోజులు చేస్తానని సంకల్పించి సోమవారం నాటికి వంద



రోజులకు చేరడం శుభ పరిణామం అని మద్ది శంకర్ ను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాలని అన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో మానవులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడిని అధిగమించేందుకు యోగ దివ్య ఔషధమని, ప్రతి ఒక్కరు యోగాను సాధన చేసి ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఒత్తిడిని జయించవచ్చని ఒత్తిడిని జయిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని అన్నారు. యోగాలో బాగంగా సూర్య నమస్కారాలు, ఇతర యోగా ఆసనాలను ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మన ఆరోగ్యం - మనచేతిలో వుంది అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని, యోగ పట్ల ఆసక్తి ఉన్నవారికి సూర్య నమస్కరలు నేర్పిస్తున్నానని, నేటికి 100 రోజులు పూర్తయిన సందర్భంగా తమ వల్ల ఒకరయినా ఆరోగ్యంగా ఉంటే చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 108 సూర్య నమస్కారాలు వందరోజులు పూర్తిచేసిన మద్ది శంకర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రమేష్, పోలు సంపత్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఐటిఐకి రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు

**- మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి**

**నిర్మల్ జులై 7, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో గల రాజీవ్ గాంధీ ఐటిఐ రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా ఎక్సలెన్స్ అవార్డును అందుకుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ మరియు ట్రైనింగ్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉత్తమ కళాశాలగా ఎంపిక చేసారు.ఈ మేరకు హైదరాబాదులోని శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా నిర్మల్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పురస్కారాన్ని అందుకున్నారు.నిర్మల్ జిల్లాకేంద్రంలో ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ ఐటిఐ ఎంతోమంది యువతి, యువకులకు ఉద్యోగ, స్వయం ఉపాధి కోర్సులను నేర్పించడంతోపాటు ఉపాధిని ఇచ్చేందుకు దోహద పడిందని నిర్వాహకులు కొనియాడారు. తమ కళాశాలకు రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు దక్కడంపై ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మన్ ఆదిత్య మార్గం, కార్యదర్శి చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేసారు.




## నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాం తనిఖీ

**గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటిన - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జులై 7, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.





## జెసిబి ని సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు

**నేరడిగొండ జులై 7 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుట్టి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి మట్టి



వ్యాపారులు అక్రమంగా మొరం తవ్వకాలను తవ్వి డబ్బు సంపాదిస్తున్నారు. సోమవారం రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు కుప్టి గ్రామంలో ప్రభుత్వ భూమి యందు మట్టి తవ్వుతున్న జెసిబి ని పట్టుకొని సీజ్ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. జెసిబి సీజ్ చేసిన వారిలో అదిలాబాద్ టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ పవర్, మండల తాసిల్దార్ అధికారి గిర్ధవర్ నాగారావు ఉన్నారు

## రాష్ట్రస్థాయి బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్స్ నిర్వహణ

**రామకృష్ణాపూర్, జులై 07, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఈ నెల 9వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జూనియర్ గర్ల్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ ఛాంపియమా షిప్ పోటీలు నిర్వహించబడునని జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్స్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి,



క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు తెలిపారు. స్థానిక స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని, పోటీల్లో పాల్గొనే వారికి బోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీలకు సింగరేణి సంస్థ అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం సంతోషదాయకమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వన మహొత్సవం

**నిర్మల్,జూలై 07,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ



రకాల మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్,చంద్రశేఖర్ రావు,టి.నరేందర్,బి.నరేందర్,భూమా రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, జులై 07, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో తిలక్ నగర్ లో నివసిస్తున్న కొండ్రు రవి గత కొన్ని రోజులు గా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సహాయం కోసం మా ఆత్మీయ చారిటబుల్ ట్రస్టును సంప్రదించడం జరిగింది. అక్కడికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ ద్వారా 10000/- వేలలి రూపాయలు ఆర్థిక సహాయం చెక్ రూపంలో



అందచేయడం జరిగింది. దయచేసి ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆ కుటుంబానికి పెద్ద మనసుతో సహాయం చేయాలని మా సంస్థ ద్వారా కోరుతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు ఎస్ మహేందర్, అధ్యక్షుడు కె తిరుపతి, ట్రెజరరీ టి సురేష్, సభ్యులు జె సతీష్, శరత్ బాబు, వెంకటేష్, కె అశోక్, బి తిరుపతి, కె సంపత్, బి లక్ష్మణ్, జె శ్రీనివాస్, బి.భూమేష్ పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన, ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**భైంసా టౌన్,జూలై 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని అన్నబాహు సాటే విగ్రహం దగ్గర పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 61 వ జన్మదిన వేడుకలను,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం విభాగ చైర్మన్ డాక్టర్ సాప పందరి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఏ ఒక్కరి కోసం,ఏ ఒక్క కులం కోసం సంబంధించిన వారు కాదని,బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,అట్టడుగు వర్గాల వారి కోసం అహర్నిశలు కృషి చేశారని,వారి పోరాట ఫలితంగానే ఎస్సీల్లో రిజర్వేషన్ ఏ.బి.సి.డి ఏర్పడ్డాయని అన్నారు.అలాగే వృద్ధుల,వితంతుల,అంగవైకల్యుల కోసం ప్రభుత్వాలు ఆలోచించాలని,విద్య వైద్యం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని పోరాటం చేశారని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరో



రూపమే మందకృష్ణ మాదిగ అని,తోలు డప్పు వారి మరో ఆకారమని, కేవలం 20 మందితో గ్రామం ఇదుమూడి, ప్రకాశం జిల్లాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించారని,ఈ రోజు దేశం నలుమూలల వారి సేవలు గుర్తిస్తున్నారని, ఎస్సీ,ఎస్టి,బిసి వర్గాల వారికి సమన్యాయంలో కీలక పాత్ర పోషించారని,వారి యొక్క సామాజిక సేవను గుర్తించి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అతిథులు ఎం ఇ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాయక్వాడ్ గంగాధర్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గడ్డం తెంకారం, బాలేరావు నందకువార్, అంబేకర్ సాయిచంద్,గాడేకర్ సాహెబ్ రావు,కొత్తూరు శంకర్,రాష్ట్ర నాయకులు ఆనంద్ శెల్కే, నామత్కర్ దిగంబర్,ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మహేశ్వర్,భైంసా టౌన్ అధ్యక్షులు గాడేకర్ బాబు,నాయకులు తాలోడ్ శ్రీనివాస్,సుంకేట మహేష్,షేక్ అంజాద్ పలువురు సామాజిక సేవకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవవం



**నేరడిగొండ జూలై 7 సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిర్భావ దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గజ్జల శంకర్ మాట్లాడారు ఎమ్మార్పీఎస్ నాయకులైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ బాటలో కలిసికట్టుగా నడుస్తామని అన్నారు. హక్కుల కొరకు అలుపెరుగకుండా పోరాడిన మాదిగ దండోరా మాదిగల కోసమే కాకుండా యావత్ సమాజానికి బాసటగా నిలిచిందని అన్నారు . 30 సంవత్సరాలుగా పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన నాయకుడని అన్నారు. అలాగే వృద్ధుల పెద్ద కొడుకు అని వితంతుల పెద్దన్నని వికలాంగుల ఆత్మబంధువు అని మందకృష్ణ మాదిగను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి, గజ్జల శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగారపు లక్ష్మన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోని ఆడేల్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జల అశోక్,గసిగంటి కిష్టయ్య, సారంగ రవి, గజ్జల భోజన్న, గజ్జల మోహన్, సిర్ర రమేష్, గజ్జల నరసయ్య చుంచు రవి, గజ్జల గంగాధర్, చిర్ర గంగాధర్, శ్రీరాముల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## నైట్ వాచ్ మెన్ ను విదుల నుండి వెంటనే తొలగించాలి

**- ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిడం జంగుదేవ్ పటేల్**

**లక్షెట్టిపేట, జులై 07, సూర్య మేజర్ న్యూస్**

కాలేజీ విద్యర్థులనీ కాలేజీ కి వెళ్ళనివ్వకుండ పార్టీ మీటింగ్ లకు పంపుతూ రాజకీయ నాయకుల వద్ద డబ్బులు తీసుకుంటూ పబ్బం గడుపుకుంటున్న లక్షేటిపేట మోడల్ డిగ్రీ కాలేజ్ నైట్ వాచ్మెన్ శనిగారపు సన్నీ నీ వెంటనే విదుల నుండి తొలగించాలి అని ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిడం జంగుదేవ్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థుల్ని మభ్యపెట్టి డబ్బులు ఆశ చూపి క్యాటరింగ్ లకు సప్లై చేస్తున్నాడు, విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అలవాటు చేస్తున్నాడన్నారు. అసలు నైట్ వాచ్ మెన్ డే లో కాలేజీ లో ఏం చేస్తున్నాడు? డే లో



కాలేజీలో ఏం పని? అక్కడున్న సీసీ కెమెరాల్లో క్లియర్ గా చూపిస్తుందన్నారు. మాట వినని విద్యార్థుల్ని బెదిరించడం భయపెట్టడం శనిగారపు సన్నీ కి మామూలే..
ఓపెన్ ఎగ్జామ్ రాసే విద్యార్థుల దగ్గరి నుండి చందాలు వసూలు చేస్తున్నాడని ఆరోపించాడు. అధికారులు విచారణ జరిపి శనిగారపు సన్నీ నీ విధుల నుండి తొలగించి విద్యార్థుల భవిష్యత్తు నీ కాపాడాలని అధికారులని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధానకార్యదర్శులు
మంగం దీపక్, పెందుర్ తుకారాం, ఉపాధ్యక్షులు,మోతిరాం,కొమరం కోటేశ్వర రావు, తుడుం దెబ్బ అధ్యక్షులు త్రిమూర్తి, జనార్ధన్, బపురావు,గోద్రు రావు, పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న కేసులు, తొందరగా పరిష్కరించాలి

**- మంచిర్యాల డిసిపి భాస్కర్**

**నస్పూర్, జులై 7, సూర్య మేజర్ న్యూస్:**

దీర్ఘకాలంగా, పెండింగ్ లో వున్న కేసులను, త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాల కు సంబంధించిన కేసులలో, దర్యాప్తు వేగవంతం చేయాలని, మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. రికార్డు తనకి, పెండింగ్ కేసులకు సంబంధించి, సోమవారం నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించినారు. పెండింగ్ కేసులకు సంబంధించి, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, చార్జ్ షీట్ కి సంబంధించి, ప్రస్తుత కేసుల వివరాలు నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ, చట్ట, వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడేవారి పట్ల, కఠినంగా వ్యవహిరంచాలని దొంగతనాలు జరగకుండా,




చూడాలని అన్నారు. చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు, చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి గా వ్యవహరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి, తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మొహర్రం సందర్భంగా ఎలాంటి అవన్చానియా చర్యలు జరగకుండా అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమలో మంచేర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, నస్పూర్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

